క్లుప్తంగా

ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన ఆర్‌జేడీ



ఖమ్మం జిల్లా ఆదివాసీ విజ్ఞానం అనే పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్‌జేడీ శోభారాణి

చింతలపూడి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జోన్‌–2 రీజనల్ జయింట్ డైరెక్ట్ డాక్టర్ శోభా రాణి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో మౌలిక సదుపాయాలు, విద్యా సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌జేడీ మాట్లాడుతూ నాక్ పరిశీలనలో బీప్లస్ గ్రేడ్ వచ్చినందుకు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసరావులను అభినందించారు. అనంతరం కళాశాల సిబ్బంది సమావేశంలో ప్రిన్సిపాల్ రాసిన ఖమ్మం జిల్లా ఆదివాసీ విజ్ఞానం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ ప్రార్థనలు



మసీదులో దువా ఆచరిస్తున్న ముస్లింలు

కొయ్యలగూడెం: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మొదటి శుక్రవారం మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెల్లవారు జాము నుంచి ఇమాముల పిలుపుపై ప్రార్థనలు చేయటానికి మసీదుల వద్దకు పెద్ద సంఖ్యలో ముస్లింలు హాజరయ్యారు. కొయ్యలగూడెం, కన్నాపురం, దిప్పకాయలపాడు, యర్రంపేట, రాజవరం, బయ్యన్నగూడెం వేదాంతపురం గ్రామాలలోని మసీదులలో ప్రార్థనలు చేసి, సహార్, ఇఫ్తార్ కార్యక్రమాలు నిర్వహించారు. నెల రోజులు జాగరణ చేయలేని వారి కోసం ఈ నెల 21, 23, 24, 25, 27 జాగరణ రాత్రుల్లోని తేదీలను ప్రకటించారు.

నూకాలమ్మకు పూజలు



నూకాలమ్మకు పూజలు చేస్తున్న భక్తులు

జంగారెడ్డిగూడెం: నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని విశేషంగా అలంకరించి పూజా కైంకర్యాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజాన సత్యనారాయణ తెలిపారు. ఈనెల 13వ తేదీ పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయంలో 73వ చండీహోమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని కోరారు.

ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్ వైర్ చోరీ

బుట్టాయగూడెం: మండలంలోని ముప్పినవారిగూడెం సమీపంలో నిర్మించిన ఆర్ అండ్ ఆర్ నిర్వాసిత కాలనీ తాట్కూరుగమ్ములో ఏర్పాటు చేసిన 16 కేవీ కెపాసిటీ ఉన్న 2 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో ఉన్న కాపర్ వైర్‌లు చోరీకి గురైనట్లు ఏఈ శ్రీనివాస వర్మ తెలిపారు. ప్రాజెక్టు నిర్వాసితుల కోసం ముప్పినవారిగూ డెం సమీపంలో తాట్కూరుగమ్ము నిర్వాసిత కాలనీని నిర్మించారన్నారు. విద్యుత్ సదుపా యం కోసం 16 కేవీ కెపాసిటీ ఉన్న 2 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఉదయం వాకింగ్‌కు వెళ్తున్నవారు ట్రాన్స్‌ఫార్మర్‌లు చోరీకి గురైనట్లు సమాచారం అందించారని చెప్పారు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఏఈ చెప్పారు.

‘పది’ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

టి.నరసాపురం: పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈవో టి.రామ్మూరి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ నుంచి 31వ తేదీ వరకు మండలంలో పదో తరగతి పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో వక్తలు



జంగారెడ్డిగూడెం: అంగన్‌వాడీలకు బహుమతులు అందజేస్తున్న ఆర్డీవో ఎంవీ రమణ

జంగారెడ్డిగూడెం: మహిళలు అన్ని రంగాల్లో రాణించి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆర్డీవో ఎంవీ రమణ అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో ప్రతిభ చూపిన అంగన్‌వాడీ కార్యకర్తలకు, సహాయకులకు ఆర్డీవో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమణ మాట్లాడుతూ స్త్రీ లేకపోతే జననం లేదని, స్త్రీ లేకపోతే గమనం లేదని, అసలు స్త్రీ లేకపోతే సృష్టి లేదన్నారు. అదేవిధంగా స్థానిక డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ప్రసాద్‌బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. అలాగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ధర్మన్న స్మారక భవనంలో ప్రగతిశీల మహిళా సంఘం పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు వెట్టి భారతి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.స్లీవజోజి, ఐసీడీఎస్ సీడీపీవో పి.బ్యూల, సూపర్‌వైజర్ కె.లక్ష్మి, విజయలక్ష్మి, మధు, జి.వెంకటలాల్, యు.వెంకటాచార్యులు, టి.ఝాన్సీరాణి, పాల్గొన్నారు.

మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమం

చింతలపూడి: ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ నరేంద్రకుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ ఫ్యాకల్టీ కె.రత్నకుమారిని ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులకు పలు అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డి.విన్నీతేజ, జి.జీవన మౌనిక, వి.మదన్‌మోహన్, డాక్టర్ ఎ.వెంకటేశ్వరరావు, టి.మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఆదర్శం దివ్యదుర్గ

కొయ్యలగూడెం: ఇటీవల పోలీసు శాఖ నిర్వహించిన ఎస్సై సెలక్షన్స్‌లో గుదే దివ్యదుర్గ ఎంపిక కాబడి మహిళలకు ఆదర్శంగా నిలిచింది. కొయ్యలగూడెం మండలం కన్నాపురం గ్రామానికి చెందిన సాధారణ కుటుంబంలో జన్మించి తండ్రి ప్రసాద్ దర్జీ వృత్తికి సహాయ సహకారాలు అందిస్తూనే తల్లి రాజేశ్వరి ఇచ్చిన ప్రోద్బలంతో అంచలంచెలుగా ఎదుగుతూ వచ్చింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కొయ్యలగూడెం మండలంలో సచివాలయ మహిళా పోలీస్‌గా నాలుగు సంవత్సరాలు విధులు నిర్వహించి 2024 నోటిఫికేషన్ ద్వారా ఎస్సైగా ఎంపికై పలువురికి స్ఫూర్తిగా నిలిచింది. అనంతపురంలో శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం విజయవాడ కమిషనరేట్ ఆఫీస్‌లో ప్రథమ పోస్టింగ్ పొంది విధులను ప్రారంభించింది. తన సక్సెస్ వెనకాల తల్లి రాజేశ్వరి తరువాత కొయ్యలగూడెం ఎస్సైగా విధులు నిర్వహించిన ఎస్సై జి.విష్ణువర్ధన్ ప్రోత్సాహం ఎంతగానో ఉందని ఆమె పేర్కొన్నారు.

మహిళలు ఇంటికి పరిమితం కాకూడదు

కుక్కునూరు: మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని కుక్కునూరు సీడీపీఓ లక్ష్మికుమారి అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నల్లకుంట ప్రాజెక్ట్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీకుమారి మాట్లాడుతూ మహిళలు ఇంటికే పరిమితం కాకూడదన్నారు. ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివిస్తే వారు భవిష్యత్తు తరాలను తీర్చిదిద్ది కుటుంబాలకు మార్గదర్శకంగా నిలుస్తారన్నారు.నేటి సమాజంలో బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి అడ్డుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు అర్జమ్మ, సూర్యకాంతం, తారాబాయి, సుజాత, ఆశ వర్కర్లు శీలం సీతమ్మ, కొవ్వాసి స్వరూప చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహిళలకు సన్మానం

కామవరపుకోట: మండలంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ తమ్మిశెట్టి గిరిజను, గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ అనూష భాగ్యరాజును, ఉపాధ్యాయురాలు సుశీలని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సీడీపీఓ బ్యూలా, సూపర్‌వైజర్లు మంగాదేవి, వీరకుమారి, ఎంఈఓ చిన్నం ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.



మహిళలను సన్మానిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది



చింతలపూడి: సీనియర్ అధ్యాపకురాలిని సత్కరిస్తున్న దృశ్యం



కొయ్యలగూడెం: సన్మానం అందుకున్న ఎస్సై దివ్యదుర్గ



కుక్కునూరు: మహిళా దినోత్సవం నిర్వహిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

జూదరుల అరెస్టు

కొయ్యలగూడెం: పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్లు కొయ్యలగూడెం ఎస్సై వి.చంద్రశేఖర్ శుక్రవారం తెలిపారు. మండలంలోని బయ్యనగూడెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో దాడి చేసి పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.8,950 నగదు, ఒక మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

అగ్ని ప్రమాదంలో బేరన్ దగ్ధం

కొయ్యలగూడెం: అంకాలగూడెంలో సంభవించిన అగ్ని ప్రమాదంలో వర్జీనియా పొగాకు బేరన్ దగ్ధమైంది. గ్రామానికి చెందిన గంటా జానకిరామయ్యకు చెందిన పొగాకు బేరన్ క్యూరింగ్ దశలో ఉండగా శుక్రవారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం సంభవించింది. పొయ్యిలో నుంచి మంటలు ఎగిసిపడడం ప్రమాదానికి కారణమని జంగారెడ్డిగూడెం అగ్నిమాపక అధికారి కె.అబ్రహం తెలిపారు. స్థానికులు వెంటనే స్పందించి సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక వాహనం వచ్చి మంటలను అదుపు చేసింది. అప్పటికే రెండు లక్షల రూపాయలు విలువైన పొగాకు దగ్ధం అయ్యిందని, మరో ఐదు లక్షల రూపాయలు విలువైన పొగాకును కాపాడగలిగానని ఆయన తెలిపారు.

విద్యుత్ స్తంభాలను ఢీకొట్టిన లారీ

ద్వారకాతిరుమల: మద్యం తాగి లారీని నిర్లక్ష్యంగా నడిపిన డ్రైవర్ శ్రీవారి కొండపైకి వెళ్లే ఆర్చిగేటు కూడలిలోని విద్యుత్ స్తంభాలను ఢీకొట్టాడు. దాంతో రెండు స్తంభాలు నేలకొరిగాయి. ఆ సమయంలో అటు ఏవిధమైన వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటన శుక్రవారం రాత్రి జరిగింది. భీమడోలు వైపు నుంచి ద్వారకాతిరుమలకు వచ్చిన లారీ కామవరపుకోట వైపునకు వెళ్లబోయి, కొండపైకి వెళ్లే ఆర్చిగేటు వద్దకు వచ్చింది. మళ్లీ కామవరపుకోటకు వెళ్లే క్రమంలో లారీ డ్రైవర్ యూటర్న్ తీసుకుంటున్నాడు. ఆ సమయంలో అమాంతం రెండు విద్యుత్ స్తంభాలను ఢీకొట్టాడు. విద్యుత్ వైర్లు షార్ట్ అయ్యి పెద్ద శబ్దంతో మంటలు వచ్చాయి. డ్రైవర్ మద్యం మత్తులో ఉండటంతో స్థానికులు అతడికి దేహశుద్ధి చేశారు.

రేపు జంగారెడ్డిగూడెంలో రవన్న వర్ధంతి

ఏలూరు (టూటౌన్): సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న తొమ్మిదో వర్ధంతిని ఆదివారం జంగారెడ్డిగూడెంలో నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఏలూరు మార్కెట్ యార్డ్ హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ ఆవరణలో వాల్ పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యర్రా శ్రీనివాస రావు, నాయకులు మీసాల రమణ, ఎం రాము తదితరులు పాల్గొన్నారు.

వెదురు వస్తువుల తయారీలో నైపుణ్యం పెంచుకోవాలి



వెదురు వస్తువులను పరిశీలిస్తున్న పీఓ రాములు నాయక్

బుట్టాయగూడెం: వెదురు వస్తువుల తయారీలో మరింత నైపుణ్యాన్ని పెంచుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె.రాములు నాయక్ సూచించారు. మండలంలోని పులిరామన్నగూడెంలో వెదురుతో వస్తువుల తయారీ కోసం నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శిక్షణను సద్వినియోగం చేసుకుని మహిళలు అభివృద్ధి చెందాలని కోరారు. అనంతరం అంతర్వేదిగూడెంలో పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందించే భోజనాలను పరిశీలించారు. మెనూ సక్రమంగా అమలు చేయాలని వార్డెన్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో వెదురు వస్తువుల తయారీ ట్రైనర్ మారప్ప, ఏఎంఓ శిరమయ్య, వైటీసీ అధికారి రాజు, తదితరులు పాల్గొన్నారు.

‘గురుకుల’ దరఖాస్తుకు గడువు పెంపు

ద్వారకాతిరుమల: స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో ఐదో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు స్వీకరిస్తున్న ఆన్‌లైన్ దరఖాస్తుల గడువును ఈ నెల 13 వరకు పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ బెజవాడ రాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 7న ప్రారంభమైన ఈ దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 6తో ముగిసింది. అయితే ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఈ గడువును ఈ నెల 13 వరకు పెంచినట్టు ఆమె చెప్పారు. ఐదో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకునే వారు నాలుగో తరగతి స్టడీ సర్టిఫికెట్, ఆధార్, రేషన్ కార్డులు, అదే విధంగా ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకునే వారు పదో తరగతి స్టడీ సర్టిఫికెట్, ఆధార్, రేషన్ కార్డులతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే గురుకుల కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

ప్రతి రైతుకూ విశిష్ట సంఖ్య



సమావేశం నిర్వహిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్ బాషా

జంగారెడ్డిగూడెం: సొంత భూమి కలిగిన ప్రతి రైతూ రైతుసేవా కేంద్రాల్లో విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా, కేఆర్‌పురం ఏడీఏ పీజీ బుజ్జిబాబు తెలిపారు. మండలంలోని లక్కవరంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విశిష్ట సంఖ్య ద్వారానే రైతులకు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, దాన్యం కొనుగోలు, ఎరువులు, విత్తనాల సబ్సిడీలు వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కేవీఎస్ పోశారావు మాట్లాడుతూ ఇప్పటి వరకు జంగారెడ్డిగూడెం మండలంలో 8535 మంది రైతులు ఈ విశిష్ట సంఖ్యను నమోదు చేయించుకున్నారన్నారు. మిగిలిన రైతులు రెండు రోజుల్లో నమోదు చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన రైతుసేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవ కరపత్రాల విడుదల



కరపత్రాలను విడుదల చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

జంగారెడ్డిగూడెం: విజయదుర్గమ్మ ఆలయ వార్షికోత్సవం ఈ నెల 9న నిర్వహిస్తున్నట్లు ఆలయ శాశ్వత కమిటీ అధ్యక్షుడు మారిశెట్టి రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి మాడా రామ్మోహనరావు తెలిపారు. శుక్రవారం ఆలయంలో వార్షికోత్సవ వేడుకల కరపత్రాలను విడుదల చేశారు. ఆలయ ప్రధానార్చకులచే 9వ తేదీ ఉదయం 9.09 గంటలకు పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. ఆలయ శాశ్వత కమిటీ సహాయ కార్యదర్శి రామిశెట్టి శ్రీనివాసరావు, కందులపాటి సురేష్, కర్పూరం తుకారం, గుడిమెట్ల యుగంధర్, వందనపు అప్పలరాజు, జోరిగే సాయిరాం, కర్పూరం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

కుక్కునూరు: మండలంలో అనుమతులు లేకుండా నర్సరీలకు విద్యుత్‌ను వినియోగించుకుంటున్న నర్సరీ యజమానులపై చర్యలు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం సమావేశంలో రవి మాట్లాడుతూ మండలంలోని బొనగిరి, జంజరగూడెం, అల్లిగూడెం, రాయిగూడెం, ఇబ్రహీంపేట, వెంకటాపురం, వేలేరు తదితర గ్రామాల్లో ఉన్న గిరిజన భూముల్లో ఇతర రాష్ట్రాలకు చెందిన గిరిజనేతరులు అక్రమంగా నర్సరీలు నిర్వహిస్తున్నారన్నారు. వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యర్రంశెట్టి నాగేంద్రరావు, షేక్ వలీపాషా, పులదాసు రమేష్, పట్ల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ అవార్డుకు నలుగురు విద్యార్థుల ఎంపిక

కొయ్యలగూడెం: ఇన్‌స్పైర్ అవార్డుకు కొయ్యలగూడెం మండలం నుంచి నలుగురు విద్యార్థులు ఎంపిక అయినట్లు ఎంఈఓ జి.సురేష్ బాబు శుక్రవారం పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విద్యాశాఖ నుంచి అందించే ఇన్‌స్పైర్ అవార్డుకు కొయ్యలగూడెం జెడ్పీ హైస్కూల్‌లో ఎనిమిదో తరగతి విద్యార్థిని అందుగుల దేవిక, సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో తొమ్మిదో తరగతి విద్యార్థి గంట వెంకట సత్య నరసింహ కిషోర్, యర్రంపేట ఎంపీయూపీ స్కూల్ ఏడో తరగతి విద్యార్థి గుమ్మడి హర్షిత, కన్నాపురం జెడ్పీ హైస్కూల్‌లో తొమ్మిదో తరగతి విద్యార్థి కక్కిరాల రేవంత్ కుమార్ ఎంపికయ్యారన్నారు.

అద్దంకి శ్రీధర్‌బాబుకు సన్మానం

జంగారెడ్డిగూడెం: వర్జీనియా పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు దంపతులను శుక్రవారం వర్జీనియా పొగాకు రైతులు ఘనంగా సనానిమ్మించారు. స్థానిక దండమూడి కల్యాణ మండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతులు మాట్లాడుతూ పొగాకుబోర్డు ఏడీగా పని చేస్తున్న శ్రీధర్‌బాబు పదోన్నతిపై వెళుతున్న నేపథ్యంలో ఈ సన్మానం న్విహించామన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పరిమి రాంబాబు, సత్రం వెంకట్రావు, కరాటం రెడ్డిబాబు, గద్దే శేషగిరిరావు, అల్లూరి రాంబాబు, కాట్రు సత్యనారాయణ, కాకర్ల వివేకానంద, ఐటీసీ ఎల్ఎం కొట్రేష్, జీపీఐ రవి, జీఎల్‌కే ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య సేవలు



మమతా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యసేవలు నిర్వహిస్తున్న సిబ్బంది

జంగారెడ్డిగూడెం: ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా మమతా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ నెల 3వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఈ సేవలు అందిస్తున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు «ఉమెన్స్ హెల్త్ వీక్ క్యాంప్», తలసేమియా బాధిత పిల్లలకు ప్రత్యేక రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

నాటు సారా తయారు చేస్తే కఠిన చర్యలు



చింతలపూడి: ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎక్సైజ్ అధికారులు



ద్వారకాతిరుమల: పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ

చింతలపూడి: నామవరంలో శుక్రవారం నాటు సారా వలన కలిగే అనర్థాలపై ఎక్సైజ్ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ పి.అశోక్ మాట్లాడుతూ నాటు సారా తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అటువంటి నేరాలకు పాల్పడే నిందితుల వివరాలు 14405 టోల్ ఫ్రీ నంబర్‌కు కాని స్థానిక ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం 9440902428 నంబర్‌కు కాని సమాచారం అందించాలని కోరారు. అనంతరం గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. నామవరంలో దాడులు నిర్వహించి, 300 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి ఐదు లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని బోడా రాములుపై పరారీ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో ఏలూరు ఎక్సైజ్ సీఐ జీఎస్‌కే ధనరాజు, ఎక్సైజ్ ఎస్సైలు ఆర్‌వీఎల్ నరసింహారావు, అబ్దుల్ ఖలీల్, ఏలూరు ఎక్సైజ్ ఎస్సై గౌరీ శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ద్వారకాతిరుమల: మండలంలో నాటుసారా తయారీ, విక్రయాలను వృత్తిగా ఎంచుకున్న వారు వాటిని విడిచిపెట్టాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని భీమడోలు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ బి.సత్యనారాయణ హెచ్చరించారు. నాటుసారా నిర్మూలన కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవోదయం 2.0 కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను శుక్రవారం ఆయన తహసీల్దార్ జేవీ సుబ్బారావు, ఎంపీడీవో ప్రకాష్, ఎస్సై టి.సుధీర్‌లతో కలసి మండల కార్యాలయాల వద్ద ఆవిష్కరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు, యువకులు పాల్గొన్నారు.